కర్ణాటక రాష్ట్రంలో ఎన్నికల నేపథ్యంలో కర్ణాటకతో సరిహద్దులు కలిగిన రైల్వే స్టేషన్‌లు,బస్ స్టేషన్‌లు,లాడ్జీలు,హోటల్‌లు పరిసర గ్రామాలలో నిరంతరం తనిఖీలు ,పర్యవేక్షణ కొనసాగడం జరుగుతుంది.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

అభివృద్ధి పనులపై అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
రైతు స్థానంలో ఉంది వారి సాధక బాధలను అర్థం చేసుకొని పని చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను సూచించారు.సోమవారం వరి ధాన్యం సేకరణ మన ఊరు మనబడితో పాటు వివిధ అభివృద్ధి కార్యాకలాపాలపై సంబంధిత శాఖ అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ....జిల్లాలో గుర్తించిన 127 వరి సేకరణ కేంద్రాలను నుండు రోజుల్లో ధాన్యం సేకరణ ప్రక్రియను చేపట్టాలన్నారు.ఆరుగాలం కష్టపడి పండించి మనకు అన్నం పెడుతున్న రైతుల పట్ల గౌరవంగా ప్రవర్తించాలని ,రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సౌకర్యాలను సమకూర్చాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఎఫ్‌సిఐ నిబంధనల మేరకు రైతులకు మంచి ధర వచ్చే విధంగా కేంద్రాలకు ధాన్యాన్ని ఆరబెట్టుకొని తీసుకొని వచ్చే విధంగా రైతుల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. వరి సేకరణ కేంద్రాల్లో ధాన్యం తడిసిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.అవసరాల మేరకు అదనంగా కేంద్రాలను పెంచుకోవాలని సూచించారు.కేంద్రాలలో తాగునీరు,విద్యుత్ ,తూనిక యంత్రాలు ,తేమ సూచిక మీటర్లు,తాడిపత్రిలు గోనే సంచులను అందుబాటులో ఉంచడంతో పాటు ఇతర మౌలిక సౌకర్యాలను సమకూర్చాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.మండలాల్లో వరి సేకరణ కేంద్రాల పూర్తి బాధ్యతను తహసీల్దారులు నిర్వర్తించాలని సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని పనిచేయాలని కలెక్టర్ ,తహసీల్దార్లను ఆదేశించారు.తాహసీల్దారులు మిల్లర్స్‌తో సంప్రదించి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు.జాతీయ ఉపాధి హామీ పనులను వేగవంతంగా చేపట్టేందుకు కూలీల సంఖ్యను పెంచాలని కలెక్టర్ తెలిపారు.వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న క్రమంలో ఎంపిడివోలు, డిఈలు, ఇఇలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.గ్రామాల్లో స్థానిక సర్పంచ్‌లతో మాట్లాడి పారిశుధ్య పనులు చేపట్టాలని అధికారులు సూచించారు. ఎంపివోలు తమ పనితీరును మెరుగుపరచుకోవాలని కలెక్టర్ సూచించారు.మే మాసం చాలా కీలకమైందని పెండింగ్‌లో ఉన్న పనులన్నీ వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

రెయిన్ అలారం యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి : జిల్లా కలెక్టర్
వర్షం వచ్చే సమయాన్ని ముందుగానే తెలుసుకునేందుకు వీలుగా రెయిన్ అలారం యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ యాప్ ద్వారా వారం రోజులు ముందుగానే వర్షసూచనను తెలుసుకోవచ్చని అన్నారు.ముందస్తు వర్ష సూచనను రైతులకు తెలియజేస్తే వారు తగు జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు.తహసీల్దార్లు,గిర్దావర్‌లు ఈ యాప్‌ను వినియోగించుకోవాలని సూచించారు.ఈ టెలికాన్ఫరెన్స్‌లో జడ్పి సీఈవో జానకిరెడ్డి,డిఆర్‌ఓ కృష్ణన్,డిపిఓ తరుణ్ కుమార్,డిఈవో రేణుక దేవి,జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్,జిల్లా మేనేజర్ విమల,జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపని,పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి

-పలు గ్రామాల్లో మంత్రి సుడిగాలి పర్యటన

శామీర్‌పేటలోని సొసైటీ ప్రాంగణంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న డిసిఎంఎస్ వైస్‌చైర్మన్,సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, మండల పార్టీ అధ్యక్షులు వి.సుదర్శన్, తదితరులు

శామీర్‌పేట, మే 8, ప్రభాతవార్త
శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పర్యటించి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. సోమవారం ఉదయం శామీర్‌పేట సొసైటీ పరిధిలోని మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రిలో, కేశవరంలో, శామీర్‌పేట మండలంలోని అలియాబాద్‌లో, శామీర్‌పేట గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు. మూడుచింతలపల్లి, శామీర్‌పేట మండలంలోని వివిధ గ్రామాల్లో మంత్రి సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సౌకర్యంగ ఉండే విధంగ మద్దతు ధరతో రైతుల నుంచి వరిధాన్యం కొనుగోలు చేయటం జరుగుతుందని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల నుంచి చివరి గింజ వరకు కూడ వరిధాన్యంను కొనుగోలు చేస్తామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి మల్లారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జిల్లా రైతుబందు అధ్యక్షులు నందరెడ్డి, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ భాస్కర్‌యాదవ్, వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, శామీర్‌పేట వైస్‌ఎంపిపి సుజాత, ఎంసిపల్లి మండల తహసీల్దార్ వాణిరెడ్డి, శామీర్‌పేట ఆర్ఐ సుమలత, శామీర్‌పేట,ఎంసిపల్లి మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, జి.మల్లేశ్‌గౌడ్, శామీర్‌పేట సొసైటీ వైస్‌చైర్మన్,డైరక్టర్లు, సిఇఓ, పలు గ్రామాల సర్పంచులు,ఎంపిటిసిలు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు ఇచ్చే ఆస్తి విద్య : కలెక్టర్

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
పిల్లలకు ఇచ్చే మంచి ఆస్తి అంటే విద్యతో పాటు సంస్కారమని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఒకటవ తరగతి ప్రవేశంకై షెడ్యూల్డ్ కులాలకు చెందిన 43మంది దరఖాస్తులు చేసుకోగా అందులో నుండి ఇద్దరు విద్యార్థులను డ్రా ద్వారా ఎంపిక చేయడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ....హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశాలు దొరకడం చాలా కష్టతరమని దారిద్ర రేఖకు దిగువనున్న పేద కుటుంబాల పిల్లల భవిష్యతు మార్పు కొరకు ప్రభుత్వం చొరవ వల్ల ప్రవేశాలు కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు.హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ప్రవేశాలు దొరకని వారు నిరాశ పడకూడదని బెస్ట్ అవైలబుల్ స్కూల్ ,గురుకుల ,ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలు ఉన్నాయని అందులో కూడా అవకాశాలకు ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు.పిల్లలు విలువలతో కూడిన చదువును అలమర్చుకునేలా,చెడు,అలవాట్లకు గురి కాకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని కలెక్టర్ హితవు పలికారు.పిల్లలు విద్య ద్వారా మంచి పేరుతో పాటు ఆస్తిని కూడా సంపాధించుకుంటారని ఆయన తెలిపారు.హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశాలకు ఎంపికైన విద్యార్థులు కొంగి యశ్వంత్ ,రక్షిత్‌లను కలెక్టర్ అభినందిస్తూ జిల్లాలో పేద పిల్లలు భవిష్యత్తులో విద్యాపరంగా ముందుకురావాలని కోరుకుంటున్నట్లు ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి మల్లేశం,జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి కోటాజీ,ఏఎస్‌డబ్ల్యూఓలు ఉమాపతి,వీరానందం, తదితరులు పాల్గొన్నారు.

టియుఎఫ్ఐడిసి రూ.15 కోట్ల నిధులపై ఎమ్మెల్యే సమీక్ష

- 15న అభివృద్ధి పనులకు శంకుస్థాపన
-కల్వకుర్తి ఎమ్మెల్యే గూర్క జైపాల్ యాదవ్

ఆమనగల్లు, మే08, ప్రభాతవార్త:
ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధికి గాను టియుఎఫ్ఐడిసి ద్వారా సమకూర్చిన రూ. 15కోట్ల నిధులతో చేపట్టే పనులపై సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ సమీక్షించారు. చైర్మన్ నేనావత్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, కౌన్సిలర్లు, కమీషనర్ శ్యాంసుందర్ కలిసి మున్సిపాలిటీ సమావేశపు కార్యాలయంలో సమీక్షా సమవేశం నిర్వహించి చేపట్టవలసిన పనులను త్వరతగతని పూర్తి చేయాలని తీర్మనం చేశారు. టియుఎఫ్ఐడిసి సంస్థ నుండి ఆమనగల్లు మున్సిపాలిటీ రూ.15కోట్లను రుణంగా తీసుకుని ఆనిధులతో పురపాలకలోని వివిధ వార్డులలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీలు, రెండు పార్కులు, సురసముద్రం చెరువు ఆధునీకరణ వంటి పనులు చేపట్టనున్నారు. ఈమేరకు ఎమ్మెల్యే వివిధ అంశాలపై చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, ఏఈ, కాట్రాక్టర్, కౌన్సిలర్లతో చర్చించారు. కాగా రూ. 15కోట్ల నిధులతో చేపట్టవలసిన పనులకు ఈనెల 15న శంఖుస్థాపన చేసేందుకు నిర్ణయించారు. అందుకు కావలసిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా మున్సిపాలిటీలోని అన్ని వార్డులకు మిషన్ భగీరథ త్రాగునీరు అందించేందుకు రూ. 32కోట్లు నిధులు మంజూరయ్యాయని, వీటితో ఓవర్ హెడ్ ట్యాంకులు, పైప్‌లైన్లు, ధ్వసమైన రోడ్ల మరమ్మతులకు ఈనిధులు వినియోగిస్తామన్నారు. దీంతోపాటు రజకులకు చేయూతనందించేందుకు రూ. కోటి నిధులతో పట్టణ సమీపంలోని భవాని గార్డెన్స్ వెనుక భాగంలో దోభిగాట్లు నిర్మిస్తామని వివరించారు. కులవృత్తులను ప్రోత్సహించేందుకు బిసి వెల్ఫేర్ క్రింద స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని, అందుకు పోలీస్‌స్టేషన్ వెనుక భాగంలోని బిసి వసతి గృహ భవనాన్ని ఆధునీకరించి స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని రూ. 2కోట్లు కేటాయించి ఎమ్మెల్యే తెలిపారు. ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధికి తాను శాయుశక్తుల కృషి, తోడ్పాటునందిస్తామని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ తెలిపారు. దశాబ్దాల కలగా మిగిలిన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం రూ. 2.5కోట్లతో నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, రూ.4.5కోట్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం జరుపుకుంటుండగా, రూ. 22లక్షలతో కోర్టు అదనపు గదుల నిర్మాణం చేపట్టబోతున్నట్లు ఆయన వివరించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చెక్కాల లక్ష్మణ్, తల్లోజు విజయ్ కృష్ణ, చెన్నకేశవులు, జిల్లా గ్రంథాలయ సంస్థ డెరెక్టర్ కమటం రాధమ్మవెంకటయ్య, నాయకులు జయరాం నాయక్, రాములు, కోప్షన్‌మెంబర్ మేడిశెట్టి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

వీర్లపల్లిలో భక్తిశ్రద్ధలతో బీరప్ప స్వామి కల్యాణం

-రైతులను, ప్రజలను చల్లంగా చూడాలని ఎమ్మెల్యే వేడుకోలు

వీర్లపల్లి గ్రామంలో జరిగిన బీరప్ప వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,తదితరులు

నందిగామ మే8,ప్రభాతవార్త :
నందిగామ మండలం వీర్లపల్లి గ్రామంలో సోమవారం బిరప్ప స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో కోనసాగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ హాజరై వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...బీరప్ప దేవుని ఆశీస్సులతో అందరూ బాగుండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ జడ్పివైస్ చైర్మన్ ఎన్.నవీన్ రెడ్డి,ఎంపిపి ఎం.ప్రియాంక,మాజీ ఉమ్మడి మండలాల ఎంపిపి ఎం.శివశంకర్ గౌడ్,మాజీ ఎఎంసి చైర్మన్ నారాయణ రెడ్డి,వీర్లపల్లి ఎంపిటిసి కాట్నలత శ్రీశైలం,చేగూరు సింగిల్ విండో చైర్మన్ జి.అశోక్,మాజీ చైర్మన్ విఠల్,జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జిల్లెల వెంకట్ రెడ్డి,సర్పంచ్‌లు గోవింద్ అశోక్ ,జెట్టకుమార్,చంద్రారెడ్డి,వారణాసి ఎల్లమ్మ,కొత్తూరు జడ్పిటిసి భర్త ఎమ్మె సత్యనారాయణ,పద్మరావు,ఎండి బెగ్,తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప జాతర పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్

నందిగామ మండల వీర్లపల్లి గ్రామంలో సర్పంచ్ చిందం రాములమ్మ ఆధ్వర్యంలో బీరప్ప జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా కోనసాగింది.ఈ మహోత్సవ వేడుకలకు చుట్టపక్కల గ్రామాల నుండి ప్రజలు తండోపాతండాలుగా హాజరై స్వామివారి కల్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకలో సర్పంచ్ తనయుడు చిందం నర్సింలు,ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ ప్రముఖులు,పాల్గొన్నారు. బీరప్ప జాతర సందర్భంగా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు.

సర్దార్‌నగర్‌లో పర్యటించిన ఎన్ఐఆర్‌డి ప్రొఫెసర్లు

షాబాద్, మే 8, ప్రభాతవార్త : షాబాద్ మండలంలోని సర్దార్‌నగర్ గ్రామంలో ఎన్ఐఆర్‌డీ రాజేంద్రనగర్ ప్రొఫెసర్లు ప్రభాకర్, రాజేశ్వర్, నర్సింలు సోమవారం సందర్శించారు. గ్రామంలోని పల్లె ప్రకృతివనం, నర్సరీ, వైకుంఠదామం, డంపింగ్ యార్డు, క్రీడా ప్రాంగణం, గ్రామంలో తాగునీటి సౌకర్యాలు, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఏపీడీ నీరజ, ఎంపీడీవో అనురాధ, ఎంపీవో హన్మంత్‌రెడ్డి, ఏపీవో వీరాసింగ్, టెక్నికల్ అసిస్టెంట్ ప్రవీణ , సర్పంచ్ మునగపాటి స్వరూపనర్సింలు, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పల్లె ప్రకృతి వనం వద్ద ఎన్ఐఆర్‌డీ ప్రొఫెసర్లు

కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి

వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో...
ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : రెగ్యులర్‌గా జరుగుతున్న పనులపై సంబంధిత అధికారులు చర్చించి పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు.సోమవారం అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్,డిఆర్‌ఓ అశోక్ కుమార్‌లతో కలిసి ప్రజల నుండి ప్రజావాణిలో సోమవారం వివిధ అంశాలపై 226 దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజావాణిలో వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు పరిశీలించి నిబంధనలు మేరకు సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ఉద్యోగులకు జియో అటెండెన్స్ ప్రకారంగా జీతభత్యాలు చెల్లించే విషయం నివేదికలు సమర్పించాలని తెలిపారు.జిల్లాలో చేపడుతున్న వరి ధాన్యం సేకరణను ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు పరస్పర సహకారంతో పని చేయాలన్నారు.

.మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తున్న డిఆర్‌ఓ లింగ్యానాయక్,పాల్గొన్న అధికారులు

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో...
మేడ్చల్ జిల్లా ప్రతినిధి మే 8, ప్రభాతవార్త : మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. దీనిలో జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి 90ధరఖాస్తులు అందినట్లు డిఆర్‌ఓ లింగ్యానాయక్ పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమంలో పలువురు ధరఖాస్తులు, ఫిర్యాదులు, వినతులను అందజేశారు. ఈ సందర్భంగ డిఆర్‌ఓ లింగ్యానాయక్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చి ప్రతి ధరఖాస్తును పరిశీలించి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు సూచించారు. ప్రజావాణి ధరఖాస్తులకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్‌లో ఉండకుండ చూడాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెబుతాం

- టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లి శంకర్
- శంకర్ ఆధ్వర్యంలో యువత సంఘర్షణ సభకు భారీగా తరలివెళ్లిన నిరుద్యోగ యువత, కాంగ్రెస్ నాయకులు

షాద్‌నగర్, మే 8, (ప్రభాతవార్త) :
ఇంటికి ఓ ఉద్యోగం అన్న రాష్ట్ర ప్రభుత్వం, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు అన్న కేంద్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఇచ్చిన మాట పూర్తిగా విస్మరించాయని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. యువత ఓట్ల కోసం ఉద్యోగాలను ఎర చూపించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులను నట్టేటా ముంచాయని ఆవేదన వ్యక్తం చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో జరిగే యువత సంఘర్షణ సభకు ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ హాజరై నిరుద్యోగుల సమస్యలపై సమర శంఖం మ్రోగించనుండటంతో షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో వందకు పైగా వాహనాల్లో సుమారు 3500 మంది కిపైగా నిరుద్యోగులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. అంతకుముందు షాద్‌నగర్ పట్టణంలోని పరిగి రోడ్డులో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ఎంపీడీఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అందులోభాగంగా పట్టణ ముఖ్యకూడలీలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వీర్లపల్లి శంకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ స్థానిక మీడియాతో మాట్లాడుతూ... నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని మాట ఇచ్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేడు పూర్తిగా విస్మరించాయని, దీంతో చాలా మంది యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఎంతో మంది రోడ్డున పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో కూడా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు ప్రతి నియోజకవర్గంలో నిరుద్యోగుల సమ్మెలు, నిరసన ర్యాలీలు చేపట్టడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. నిరుద్యోగులకు ఒక భరోసా ఇవ్వాలనే, వారికి అండగా ఉండాలనే సంకల్పంతోనే నేడు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ హైదరాబాద్‌లో జరిగే యువత సంఘర్షణ సభకు హరవుతున్నారని ఆయన తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని, అదేవిధంగా ఉద్యోగాలు రాని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. సభకు తరలి వెళ్లిన వారిలో టీపీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, నియోకవర్గంలోని అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, చలివేంద్రంపల్లి రాజు, హరినాథ్‌రెడ్డి, జంగా నర్సింహ్మా, రాంరెడ్డి, వీరేషం, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందెమోహన్, ఖదీర్, ముబారక్, అందే శ్రీకాంత్, లింగారెడ్డిగూడ ఆశోక్, నిరుద్యోగ యువత, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

సంఘర్షణ సభకు తరలి వెళుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

శామీర్‌పేట కట్టమైసమ్మ జాతరలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి

శామీర్‌పేట పెద్ద చెరువుకట్ట మైసమ్మ జాతర సందర్భంగ పూజలు చేసిన మంత్రి మల్లారెడ్డి, పాల్గొన్న పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు

శామీర్‌పేట, మే 8, ప్రభాతవార్త
శామీర్‌పేట పెద్ద చెరువుకట్ట మైసమ్మ జాతర సందర్భంగా సోమవారం రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి పాల్గొని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. ఆలయ కమిటీ వారు మంత్రి మల్లారెడ్డిని సన్మానించారు. అమ్మవారి జాతర సందర్భంగ పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. చెరువుకట్ట మైసమ్మ జాతర సందర్భంగ ప్రత్యేక పూజలు జరిగి, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో జాతర సందర్భంగ ప్రత్యేక పూజలు నిర్వహించటం జరిగింది.దీనిలో ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, వైస్‌ఎంపిపి సుజాత, గ్రామ ఉపసర్పంచు ఎన్.రమేశ్, మండల బిఆర్ఎస్అధ్యక్షులు వి.సుదర్శన్, పలువురు వార్డుసభ్యులు, ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి వి.వెంకట్‌రె డ్డి, పలువురు సభ్యులు, పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు. అదే విధంగా శ్రీకట్టమైసమ్మ జాతర సందర్భంగ టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ (జంగయ్య యాదవ్), టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొని పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు.

పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు టీడీపీ మద్దతు

ఆమనగల్లు, మే08, ప్రభాతవార్త:
ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్య దర్శులు చేపట్టిన సమ్మెకు టీడీపీ మద్దతు తెలిపింది. కల్వకుర్తి నియోజకవర్గం పార్టీ ఇంచార్జీ, అడ్వకేట్ యాదిలాల్ సోమవారం నియోజకవర్గంలోని అన్ని మండలాలో కొనసాగుతున్న పంచాయతీ కార్యదర్శుల సమ్మె శిబిరాలను సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. ఆమనగల్లు, కడ్తాల, వెల్దండ, వంగూరు, కల్వకుర్తి మండల కేంద్రాలలో యాది లాల్ పర్యటించి మద్దతు ప్రకటించారు. ఈసంధర్భంగా యాదిలాల్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ భద్రత కోసం ఉద్యోగులు రోడ్డెక్కడం దురదృష్టకరమన్నారు. ఉద్యోగాల క్రమబద్ధీకరణ కోరుతూ పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేపడుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఎంతవరకు సబబని ఆయన ప్రశ్నించారు. తమ న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయేందుకు కార్యదర్శులు సమ్మె చేస్తుంటే వారిని ఉద్యోగం నుండి తీసివేస్తామని బెదిరించడం ప్రభుత్వ నియంత పాలనకు నిదర్శన మన్నారు. బలిదానాలతో సాధించుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబం మాత్రమే బాగుపడుతుందే తప్ప, సామాన్య ప్రజలకు ఒరిగిందేమిలేదని విమర్శించారు. పంచాయతీ కార్యదర్శుల సమస్యల సాధనలో తెలుగు దేశంపార్టీ వెన్నంటీ ఉంటుందని యాదిలాల్ హామి ఇచ్చారు.

కార్యదర్శుల సమ్మెకు మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటిస్తున్న టీడీపీ నేత యాదిలాల్

మెదక్‌పల్లిలో అంబేద్కర్ విగ్రహం నిర్మాణానికి ఆర్థిక సాయం

విగ్రహ నిర్మాణానికి ఆర్థిక సహాయంగా చెక్కులు అందజేస్తున్న దృశ్యం

తలకొండపల్లి మే8,ప్రభాతవార్త :
తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్‌పల్లి గ్రామంలో నూతనంగా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు గ్రామస్తులు ఆర్థిక సాయం అందజేశారు. గ్రామానికి చెందిన జర్నలిస్ట్ నాయకులు దరువుల శంకర్ 25వేల రూపాయల చెక్కు,అంబేద్కర్ సంఘం గ్రామ దళిత యువకులు కలిసి 25వేల రూపాయలు విగ్రహ నిర్మాణదాతకు మొత్తం 50 వేల రూపాయలు అందజేశారు.నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహాలు నిర్మిస్తున్న వెంకటయ్యకు గ్రామ యువకులతో కలిసి వెళ్లి అందజేశారు.మెదక్‌పల్లి గ్రామంలో తొందరలోనే అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మింప చేస్తామని,ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో దరువుల శంకర్,రామచంద్రయ్య,రాములు,రాజు, యాదయ్య,పాండు, సంతు, అంజయ్య, మహేష్, గోపాల్, రజనీ కాంత్, రమేష్, అభిషేక్,నవీన్, శివ,అర్జున్,రాఘవేందర్,సురేష్,తదితరులు ఉన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి
-సుష్మామహేందర్ రెడ్డి

కంటి వెలుగును ప్రారంభిస్తున్న సుష్మామహేందర్ రెడ్డి

శంషాబాద్ మే8,ప్రభాతవార్త :
అందరి సంక్షేమం కోసం కంటి వెలుగు పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మా మహేందర్ రెడ్డి సూచించారు.మధురానగర్ కాలనీలో శారదశిశు మందిర్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్యశిబిరాన్ని వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ కౌన్సిలర్ స్రవంతి శ్రీకాంత్ రెడ్డి ,కో ఆప్షన్ నెంబర్ చేవెళ్ల కవితా ప్రసాద్‌లతో కలిసి ఆమె సోమవారం ప్రారంభించారు.ఈ పథకం ద్వారా కంటి సమస్యలను శాశ్వతంగా దూరం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించిందని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.ఈ శిబిరం ఐదు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని కో ఆప్షన్ నెంబర్ చేవెళ్ల కవితా ప్రసాద్ తెలిపారు.కాలనీవాసులందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఇలాంటి అవకాశం మళ్లీ మళ్లీ రాదని తెలిపారు.చిన్న చిన్న కంటి సమస్యలు మొదలుకొని శస్త్ర చికిత్సల వరకు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని కవిత ప్రసాద్ వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,సింగిల్ విండో చైర్మన్ మల్లారెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ దేవేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పవన్ గౌడ్,ఈదుల నరసింహ గౌడ్,నామ ఇంద్రాణి,నామ చంద్రశేఖర్,జిల్లపల్లి శ్రీనివాస్,గోవర్ధన్ రెడ్డి,బండి వెంకటేశ్ యాదవ్,జయేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లి కొత్త తండా సర్పంచ్,సెక్రటరీపై చర్యలు తీసుకోండి

శంషాబాద్ మే8,ప్రభాతవార్త :
శంషాబాద్ మండలంలోని మదనపల్లి కొత్త తండా గ్రామ సర్పంచ్ ,సెక్రటరీపై విచారణ జరపాలని పలువురు గ్రామపంచాయతీ సభ్యులు జిల్లా కలెక్టర్,జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారు.పంచాయతీ సభ్యులు బధ్య లక్ష్మణ్,గంగ్లీ,బుజ్జి,వాలి,సునీత కలెక్టర్‌కు డిపిఓకు సోమవారం ఫిర్యాదు చేశారు.వివిధ సర్వే నంబర్ల భూముల్లో ఎలాంటి నిర్మాణాలు లేనప్పటికి రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కొమ్ముకై ఇంటి నెంబర్లు కేటాయిస్తున్నారని వాటి ఆదారంగా సబ్ రిజిస్టర్ స్థల పరిశీలన చేయకుండానే రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.వీరు పాల్పడుతున్న అక్రమాలకు రైతులకు అన్యాయం జరుగుతుందని ఫిర్యాదులు పేర్కొన్నారు.

రాజ్యంగాన్ని ప్రతి ఒక్కరికి అందజేయాలి

తహసీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న ధర్మ సమాజ్ పార్టీ నాయకులు

జిల్లెడు చౌదరిగూడ, మే 08,(ప్రభాతవార్త):
భారత రాజ్యంగ గ్రంథాన్ని ప్రతి పౌరుడికి ఉచితంగ అందజేయాలని కోరుతూ సోమవారం ధర్మ సమాజ్ పార్టీ నాయకులు తహసీల్దారు విజయ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాన్ని నడిపిస్తున్న భారత రాజ్యంగం పట్ల ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలంటే ఆ గ్రంథం ప్రతి ఒక్కరి వద్ద ఉండాలని వారు పెర్కొన్నారు. దేశ పౌరులందరికి రాజ్యంగాన్ని దేశ, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగ అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బిక్షపతి, శ్రీను, నరేష్, గిరి, నర్సింహులు, కుమార్, గోపాల్, మల్లేష్, రాములు, పెంటయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వైర్ తగిలి ఆవు మృతి

తలకొండపల్లి మే8,ప్రభాతవార్త :
తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్‌పల్లి గ్రామంలో సోమవారం విద్యుత్ వైర్ తగిలి ఆవు మృతి చెందింది.అందుకు సంబంధించిన వివరాల ప్రకారం..మెదక్‌పల్లి గ్రామానికి చెందిన అల్వాల రాఘవేందర్ గౌడ్‌కు చెందిన ఆవు ప్రతిరోజు మాదిరిగానే పొలం వద్ద కట్టి వేసేవాడు పొలం సమీపంలో కొంతకాలంగా కరెంటు స్తంభం వైరు తెగిపడి ఉంది దాంతో సోమవారం ఉదయం పశువులను కొట్టుకుపోయిన రాఘవేందర్ వెంటనే ఆవుకు వైరు తగలడంతో విద్యుత్ షాక్ గురై ఆవు అక్కడిక్కడే మృతి చెందింది.పేద కుటుంబం అయిన రాఘవేందర్ ఒక లక్ష రూపాయల నష్టం పోవడం జరిగింది.ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

విద్యుతన షాక్‌తో మృతి చెందిన ఆవు దృశ్యం

కాంగ్రెస్ యువ సంఘర్షణ సభకు తరలిన నాయకులు

యువ సంఘర్షణ సభకు తరలివెళ్తున్న తలకొండపల్లి కాంగ్రెస్ నాయకులు

హైదరాబాద్ తరలివెల్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నిరుద్యోగ సంఘర్షణ సభకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

తలకొండపల్లి మండల నాయకులు...

తలకొండపల్లి మే8,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల నుండి యువ సంఘర్షణ సభకు గుజ్జుల మహేష్ ఆధ్వర్యంలో భారీగా తలివేళ్లారు.ఈ కార్యక్రమాన్ని డేవిడ్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విష్ణు గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు విడుదవెల్లి తిరుపతి ,యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివకుమార్ గౌడ్,ఎస్ఎస్‌విఐ మండల అధ్యక్షుడు రమేష్ నాయక్,యూత్ కాంగ్రెస్ నాయకులు శంకర్ ,ప్రవీణ్ నాయక్,కాటిక నరేష్ ముదిరాజ్,శ్రీను ప్రకాష్ గౌడ్,చంద్రకుమార్,శివ శ్రీకాంత్ ,సాయినాథ్,తదితరులు పాల్గొన్నారు.

జిల్లెడు చౌదరిగూడ మండల నాయకులు....

జిల్లెడు చౌదరిగూడ, మే 08,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల నుంచి సోమవారం హైదరాబాద్ తరలి వెల్లారు. హైదరాబాద్ పట్టణంలోని సరూర్ నగర్ స్టేడియంలో యువ సంఘర్షణ సభలో పాల్గొనేందుకు వెల్లినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తరలి వెల్లినట్లు ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, భాస్కర్, రామకృష్ణ, నీలయ్య, జంగయ్య, చెన్నయ్య, ఈశ్వరయ్య, చంద్రయ్య, మహెష్, రాంచంద్రయ్య, రవి, తదితరులు పాలొన్నారు.

షాబాద్ మండల నాయకులు...

షాబాద్, మే 8, ప్రభాతవార్త : కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో యువతకు ఉద్యోగాల ఊసేలేదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. సోమవారం షాబాద్, చేవెళ్లలో డాక్టర్ బీఆర్ అంబేద్కర విగ్రహానికి పూలమాల వేసి నిరుద్యోగ సంఘర్షణ సభకు టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి పామెన భీంభరత్, సీనియర్ నాయకులు సున్నపు వసంతం, పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కార్యకర్తలతో భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కొలువులు లేక యువత ఆత్మహత్యలు చేసుకుంటుంటే తెలంగాణ సమాజం తలదించుకుంటుందన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానన్నా సీఎం ఇంత వరకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శులు కుమ్మరి చెన్నయ్య, పామెన భార్గవరాం, నాయకులు దేశమోళ్ల ఆంజనేయులు, రాంరెడ్డి, రవీందర్, శేఖర్, పెంటారెడ్డి, రవి, చెన్నయ్య, రవీందర్‌నాయక్, బుచ్చయ్య, ఎంపీటీసీలు ఆశోక్, మల్లేష్, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

10న తలకొండపల్లి లక్ష్మీ నర్సింహ స్వామి,ఆంజనేయస్వామి దేవాలయం ప్రారంభం

-స్వంత నిధులు వెచ్చించి పూర్తి చేసిన ఉప్పల ట్రస్ట్ చైర్మన్
-పేదప్రజల అవసరాలకు అనుగుణంగా నిర్మాణాలు

లక్ష్మ నర్సింహ్మా స్వామి దేవాలయం

తలకొండపల్లి మే8,ప్రభాతవార్త :
తలకొండపల్లి మండల కేంద్రంలో నూతనంగా లక్ష్మి నర్సింహ్మాస్వామి, ఆంజనేయ స్వామి దేవాలయంను నిర్మించి పూర్తి చేశారు.ఈ నెల 10న ప్రారంభానికి సిద్ధం కావటంతో మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని తలకొండపల్లి జడ్పిటిసి ,ఉప్పల ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కోరారు.రంగారెడ్డి జిల్లా పరిధిలోని తలకొండపల్లి మండల కేంద్రంలో సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో లక్ష్మి నర్సింహ్మా స్వామి,ఆంజనేయస్వామి దేవాలయలను పున: నిర్మాణం చేసి పూర్తి చేవారు.ఉప్పల వెంకటేష్ తన స్వంత నిధులు వెచ్చించి,2కోట్ల రూపాయలతో అన్ని హంగులతో దేవాలయాలను నిర్మించారు. దేవాలయంలో భోజనశాల ,కళ్యాణం మండలంలు ఎంతో సుందరంగా నిర్మించినట్లు వెంకటేష్ తెలిపారు.

ఈనెల 10న ప్రారంభం

తలకొండపల్లి మండల కేంద్రంలో పురాతనంగా గుట్టపైన లక్ష్మీ నర్సింహ్మాస్వామి దేవాలయ ఉండేది దానిని గత 4 సంవత్సరాలుగా పున: నిర్మాణానికి పునుకున్న వెంకటేష్ తన ఉప్పల ట్రస్ట్ ద్వారా లక్షల రూపాయలు వెచ్చించి పూర్తి చేశారు.అతిథులందరితో ఈ నెల 10న ప్రారంభానికి సిద్ధం చేశారు.10 నుండి 12వరకు దేవాలయంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.10న గణపతి పూజ, ఆంజనేయ నవగ్రహ గురుత్మాంత,మంగళహారతి ,11న మండప పూజలు,తీర్థ ప్రసాదన,ఆఖండ దిపారాదన,యాగశాల,మహాసుందర్శన హోమం ధాన్యాధివిసం మహాస్నపవము,రాత్రి భజనకార్యక్రమం 12న పూజలు,యాగశాల ప్రవేశం,రత్నన్యాసం,యంత్ర ప్రతిష్ట, మధ్యాహ్నం విగ్రహ ప్రతిష్ట,ప్రాణ ప్రతిష్ట, సన్మానం,అన్నదానం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు,వ్యక్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

శ్రేష్టమైన మిషన్ భగీరథ మంచి నీటినే తాగాలి
-వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

కోట్‌పల్లి, మే 08, ప్రభాతవార్త :
నశ్రేష్టమైన మిషన్ భగీరథ మంచి నీటినే తాగాలని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. సోమవారం నాడు బంట్వారం మండల కేంద్రంలో మీతోనే నేను కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించారు. గ్రామంలో 5,8,10, 11,12 వ వార్డులలో నీరు సరిపడా రావడం లేదని ప్రజలు తెలుపగా మిషన్ భగీరథ అధికారులు ఆ వార్డులో సరిపడా నీటిని అందిచడానికి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.మిషన్ భగీరథ నీరు ట్యాంకులను ప్రతి నెల 1,11,21 వ తేదీలలో కచ్చితంగా శుభ్రం చేయలన్నారు. ట్యాంకులో తగిన మోతాదులో బ్లీచింగ్ పౌడర్ కలపాలన్నారు. ప్రజలు మిషన్ భగీరథ మంచి నీటినే త్రాగాలని అందుకు అధికారులు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. గ్రామంలోని విద్యుత్ మెయిన్ లైన్ తో...ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుపగా ఆ సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. హ ఎమాన్ మందిరం ండి బసవేశ్వర విగ్రహం వరకు మరియు బస్టాండ్ నుండి పోలీస్ స్టేషన్ వరకు విద్యుత్ లైన్ ఏర్పాటు చేసి, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని మరియు తదితర విద్యుత్ సమస్యల ం పరిష్కరించాలని విద్యుత్తు అధికారులకు సూచించారు. మండలం మరియు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ...మంచి సేవలు అందిస్తున్న ఏతః సురేష్‌రెడ్డి గారిని లైన్ మెన్ విక్రమ్‌ల ం అభినందించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక్క బంట్వారం గ్రామానికి ఇప్పటివరకు పెన్షన్‌ల రూపంలోనే 9, కోట్ల పై చిలుకు అందించడం జరిగిందన్నారు.శానిటేషన్ సరైన పద్ధతిలో చేయాలని ప్రతిరోజూ చెత్త సేకరించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు.బంట్వారం మండలంలో పనిచేస్తున్న డాక్టర్ ప్రతిరోజు సమయానికి రావాలని, ప్రజకు మెరుగైన వైద్య సేవలందించాలన్నారు, ప్రజలకు మంచి సేవలు అందిస్తున్న ఫార్మసిస్ట్ అమరేందర్ ం అభినందించారు.బంట్వారం గ్రామ పంచాయతీకి రైతుబంధు పథకం ద్వారా ఇప్పటివరకు 13, కోట్ల 24 లక్షల రూపాయలు రైతులకు ప్రభుత్వం అందించడం జరిగిందన్నారు. మరణించిన 25, మంది రైతు కుటుంబాలకు రైతు బీమా పథకం ద్వారా 1.25 లక్షలు (ఒక కోటి ఇరవై ఐదు లక్షలు రావడం జరిగిందన్నారు. గ్రామంలో ప్రతీ ఇంటికి మరుగుదొడ్లు నిర్మించుకొని, వాటిని కచ్చితంగా వాడుకలో ఉంచాలని వారు పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాములుయాదవ్,గ్రామ సర్పంచు లావణ్య శ్రీనివాస్,మండల సహకార సంఘం చైర్మన్ రాంచెంద్రారెడ్డి, నాయకులు బల్వంతురెడ్డి,అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బంట్వారం గ్రామంలో మీతోనే నేను కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యాటిస్తున్న వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి

- కీసరలో రూ.1.5 కోట్లతో గోదాంను ప్రారంభం
- అకాల వర్షాల వల్ల నష్ట పోయిన రైతులకు ఎకరాకు 10 వేలు
- సిఎం కెసిఆర్ వల్లే రైతులకు న్యాయం

కీసర,మే8,ప్రభాతవార్తః
బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.సోమవారం కీసరలోని పిఏసిఎస్ ఆద్వర్యంలో 1 కోటి 50 లక్షలతో నిర్మాణం చేపట్టిన గోదాంను,ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు తెలంగాణాలో భాగంగా సకాలంలో రైతులకు ఎరువులు,విత్తనాలు,నీరు,నాణ్యమైన 24 గంటల విద్యుత్తును సీఎం కేసీఆర్ అందిస్తున్నారన్నారు.అకాల వర్షం వల్ల రైతులకు చేతికి వచ్చిన పంట నష్ట పోయిన రైతులకు ఎకరాలకు 10 వేల రూపాయల నష్ట పరిహరం కేవలం సీఎం కేసీఆర్ మాత్రమే ఇవ్వడం జరుగుతుందన్నారు. కేంద్రంలో బిజేపి ప్రభుత్వం రైతులను ఆదుకోకుండా తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు.దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్‌ని చూసి ఓర్వలేక కాంగ్రెస్,బిజేపి పార్టీల నాయకులు తిట్ల వర్షం కురిపిస్తున్నారని అన్నారు.దేశంలో 19 రాష్ట్రాల్లో బిజేపి ప్రభుత్వం అధికారంలో ఉందని తెలంగాణాలో చేసిన అభివృద్ధి అక్కడ చేసి చూపించాలన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని అందుకే రైతులకు రైతు వేదికలు,గిడ్డంగులు నిర్మిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి,రైతుబంధు జిల్లా అధ్యక్షులు నందారెడ్డి.డిసిఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి,ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ,వైస్ ఎంపిపి సత్తిరెడ్డి,సర్పంచ్‌లు నాయకపు మాధురి,పిడిశెట్టి పెంటయ్య,ఎంపిటిసిలు తటాకం నారాయణశర్మ,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ పన్నాల బుచ్చిరెడ్డి,నాయకులు నాయకపు వెంకటేష్, తటాకం లక్ష్మణ్‌శర్మ,గుర్రం మల్లారెడ్డి,పులగుర్ల శ్రీనివాస్,వెంకట్‌రెడ్డి,గుర్రం శ్రీధర్‌రెడ్డి,పిఏసిఎస్ డైరుక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



కీసరలో గోదాంను ప్రారంభిస్తున్న మంత్రి మల్లారెడ్డి

ఉద్దెమర్రి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం కమిటీ ప్రమాణస్వీకారం

శామీర్‌పేట, మే 8, ప్రభాతవార్త
ఉద్దెమర్రిలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం దేవాదాయ,ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్, సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రిలోని ఆ ఆలయంలో దేవాదాయ,ధర్మాదాయశాఖ డివిజన్ ఇన్స్‌పెక్టర్ ప్రణీత్‌కుమార్ కమిటీ సభ్యులచేత ప్రమాణస్వీకారం చేయించారు. రెండవ సారి ఆలయ కమిటీ చైర్మన్‌గా నల్ల బుచ్చిరెడ్డి, సభ్యులుగా మచ్చ హరికాంత్‌గౌడ్, రాజిగల్ల అనిల్‌కుమార్, ముక్కెర్ల శ్రీశైలంయాదవ్‌లు ప్రమాణస్వీకారం చేశారు. అదే విధంగ ఈ నెల 11వ తేదీ నుంచి 15వరకు దేవాలయం 37వ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగ నిర్వహించటానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు చైర్మన్ నల్ల బుచ్చిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎన్.విష్ణుగౌడ్, జి.మల్లేశ్‌గౌడ్, ఉపసర్పంచు కృష్ణారెడ్డి, సొసైటీ డైరక్టర్ నర్సింలుగౌడ్, మాజీ డైరక్టర్ ఎస్.శ్రీనివాస్, యాంజాల శ్రవణ్‌కుమార్‌రెడ్డి, ఎం.రామయ్య, ఎస్.బుచ్చిరెడ్డి, సాయికుమార్, భాస్కర్, దేవాలయ అర్చకులు తిగుళ్ల వేంకటేశ్వరశర్మ,తిగుల్ల మాదవశర్మ, పలువురు నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్దెమర్రిలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ పాలకవర్గం చైర్మన్,సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగిన దృశ్యం

నాగారంలో ఈద్గాకు స్థలం కేటాయించాలని మంత్రి వినతి

నాగారంలో ఈద్గాకు స్థలం కేటాయించాలని మంత్రి మల్లారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి

కీసర,మే8,ప్రభాతవార్తః
నాగారం మున్సిపాలటీకి చెందిన ముస్లింలకు నమాజ్ (ఈద్గా)కు చదువుకోవడానికి స్థలాన్ని కేటాయించాలని కోరుతూ నాగారం మున్సిప ల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డికి సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు.మంత్రి వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్‌కి ప్రభుత్వ స్థలం ఎక్కడున్నా పరిశీలించి ముస్లిం సోదరులకు కేటాయించాలని లెటర్ పంపారు.త్వరలోనే స్థలం కేటాయిం చి ముస్లింలకు ఈద్గా చదువుకోవడానికి నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్,కో ఆప్షన్ సభ్యులు షఫీ,మైనారిటీ అధ్యక్షులు కాజా,బిఆర్ఎస్ నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి,సుధాకర్‌రెడ్డి,జలీల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుతో చిన్నారి మృతి

కొడంగల్,మే 8ప్రభాతవార్త
పాముకాటుకు గురైన ఓ చిన్నారి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.సంఘటనకు సంబంధించి ఎస్సై రవిగౌడ్ కథనం మేరకు..గ్రామానికి చెందిన కాశప్ప కుమార్తె దానపురం చిన్నారి(3) అను పాప సోమవారం పాముకాటుకు గురై మృతిచెందింది.సంఘనటపై మృతురాలి బాబాయి బుడుగ జంగం ముగ్గు శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బొడ్మట్‌పల్లిలో గ్రామ దేవతలకు బోనాలు

టేక్మాల్, మే 8 ప్రభాతవార్త: బొడ్మట్‌పల్లిలో గ్రామంలో శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం బోనాల పండగ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామదేవతలకు బోనాలు పండగ జరిపారు. కులమతాలకు అతీతంగా మహిళలు పెద్దఎత్తున బోనాలు తీసు కొచ్చి పురవీధులగుండా పోచమ్మ,దుర్గమ్మ దేవాలయానికి ఊరేగింపుగా వెళ్లారు. పిండివంటలను నైవేద్యాలుగా అందిస్తూ, కోరిన కోర్కెలను తీరుస్తూ.. ఊరు వాడను చల్లగా చూడాలని ఆ దేవతమూర్తులను వేడుకున్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

టేక్మాల్, మే 8 ప్రభాతవార్త : రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ అన్నారు. సోమవారం టేక్మాల్ మండల పరిధిలోని అచ్చన్నపల్లి, చంద్రుతండా, షాబాద్‌తండా, ఎల్లుపేట గ్రామాల్లో వరి కోనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం అమ్మకాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.కార్యక్రమంలో ఎంపిడిఓ భారతీ, ఎంపిపి అధ్యక్షురాలు స్వప్న, సహకార సంఘ చైర్మన్ యశ్వంత్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు వీరప్ప, మండల ప్రధాన కార్యదర్శి అవినాష్‌కుమార్, సర్పంచ్‌లు సాయిలు, కవిత, స్రవంతి సర్దార్, నాయకులు మోక్తార్, భాస్కర్, సిద్దయ్య, శేఖర్‌రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు ఎమ్మెల్యే సంఘీభావం

మెదక్ అర్బన్, మే 8 ప్రభాతవార్త: మెదక్ పట్టణంలోని కలెక్టరేట్ కార్యాలయం వద్ద జూనియర్ గ్రామ పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్న సమ్మెకు దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు సోమవారం విచ్చేసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘునందన్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పనిలో పూర్తిగా విఫలమైందని, తెలంగాణ రాకముందు దేనికోసమైతే కొట్లాడి సాధించుకున్నామో ఆ నీళ్లు, నిధులు, నియామకాలు కేవలం కల్వకుంట్ల కుటుంబానికి మాత్రమే అందుతున్నాయన్నారు. ఉద్యమకారులకు ఎవరికీ అందడం లేదన్నారు. ప్రతి ఒక్కరికీ మొండి చేయి చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్‌కుమార్, అసెంబ్లీ కన్వీనర్ ఎక్కలదేవి మధు, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, మెదక్ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్కి నాగరాజు, సుంకోజి నాగరాజు. నర్సింలు, బక్కవారి శివ పాల్గొన్నారు.

10న నర్సాపూర్‌లో మినీ మహనాడు

నర్సాపూర్/కొల్చారం, మే 8, ప్రభాతవార్త: ఎన్టీరామారావు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 10న నర్సాపూర్‌లో తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో సాయికృష్ణ గార్డెన్‌లో మినీ మహనాడును నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏకె గంగాధర్‌రావు, పార్లమెంట్ అధ్యక్షుడు ఇల్లందుల రమేశ్ తెలిపారు. సోమవారం సాయికృష్ణ గార్డెన్‌లో వారు టిడిపినేత పుట్టి రాజు, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచ

జివో 317 ఉద్యోగుల విభజనలో
కొందరికి ఉద్యోగులకు అన్యాయం

ఫారసరఫరాల శాఖ కమిషనర్ అనిల్‌కుమార్‌కు వినతిపత్రం అందచేస్తున్న డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ,జిల్లాప్రతినిధులు

గన్‌ఫౌండ్రి, మే8ప్రభాతవార్త: ఫౌరసరఫరాలశాఖ,తూనికలు, కొలతలశాఖలల్లో ఉన్న ఉద్యోగుల సమస్యలపై ఆశాఖ కమీషనర్ అనిల్‌కుమార్‌తో కలిసి హైదరాబాద్ జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్ హుస్సేనీ, జిల్లా ఉద్యోగ ప్రతినిధులతో కలిసి చర్చించారు.అనంతరం కమీషనర్ అనిల్‌కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ముజీబ్ హుస్సేనీ మాట్లాడుతూ రెండుశాఖలలో పదోన్నతులు కల్పించడంలేదన్నారు. ముఖ్యంగా సాయన్న అనే ఉద్యోగికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. జి.ఓ 317 ఉద్యోగుల విభజనలో కొందరికి అన్యాయం జరిగిందని,సర్వీస్ రూల్స్ అమలు కావడం లేదని కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లారు.సాయన్నకు వెంటనే పదోన్నతి కల్పిస్తామని కమీషనర్ హామి ఇచ్చినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,సభ్యులు ఓమేర్‌ఖాన్,కె.శ్రీనివాస్,వైధిక్‌శాస్త్రి,ముఖీమ్‌ఖురేషీ,సాయన్న, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.కాగా అసద్,అన్వర్ మెమోరియల్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం. ముజీబ్‌హుస్సేనీ ఆద్వర్యంలో సోమవారం క్యాన్సర్ ఆసుపత్రి, వద్ద రోగులకు అన్నదానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల నాలుగుసార్లు తల్లిదండ్రుల పేరిట వైద్యం కోసం వచ్చే రోగి సహాయకులకు అన్నదానం చేయడం జరుగుతుందన్నారు.వైద్యం కోసం సుదూరప్రాంతాలనుంచి వచ్చే రోగి సహాయకులకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు.

కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలి : బిజెపి కార్పొరేటర్ల ధర్నా

వినతి పత్రాన్ని ప్రదర్శిస్తున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

సైఫాబాద్, మే 8 ప్రభాతవార్త: జిహెచ్‌ఎంసి కౌన్సిల్ సమావేశాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం బిజెపి కార్పొరేటర్లు ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విహ్రాం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ మాట్లాడుతూ జిహెచ్‌ఎంసి సర్వసభ్య సమావేశంలో ప్రజా సమస్యలపై చర్చ లేకుండానే ప్రతిపక్ష బిజెపి కార్పొరేటర్లపై నింద మోపుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించడం ఈ నిర్ణయానికి జిహెచ్‌ఎంసి జోనల్ కమీషనర్ మమత వంత పాడటం దారుణమన్నారు. కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించి స్థానిక సంస్థల హక్కులను కాలరాస్తూ అటు మేయర్, ఇటు కౌన్సిల్ సభ్యులను అవమానపరుస్తూ చట్ట వ్యతిరేక నిర్ణయిం తీసుకున్న ఆ అధికారిపై చర్యలు తీసుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని, ప్రజా సమస్యలు పరిష్కారానికి, డివిజన్ల అభివృద్ధికి తగినన్ని నిధుల కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు రవిచారి, సురేఖ, పద్మా వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రియాంక సభకు నార్సింగి నుంచి భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నార్సింగి మున్సిపాలిటీ నుంచి ప్రియాంక గాంధీ సభకు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

నార్సింగి, మే 8 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకురాలు ప్రియాంక గాంధీ యువ సంఘర్షణ సభకు నార్సింగి మున్సిపాలిటీ నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు. పీసీసీ ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు హైదరాబాద్‌లోని సభా స్థలికి జై కాంగ్రెస్, జైజై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేస్తూ వెళ్లారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ మరో ఐదు నెలల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, మళ్లీ మన రాష్ట్రానికి పూర్వ వైభవం తీసుకువస్తుందన్నారు. పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అన్ని జిల్లాలు, మండలాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మళ్లీ ఉత్తేజితులయ్యారని, వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో అధికార బిఆర్ఎస్, బీజేపీలకు చుక్కలు చూపిస్తారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడుగడుగునా నిరుపేదలు, నిరుద్యోగులు, రైతులు, యువకులకు అన్యాయం చేశాయని, వారే మా కాంగ్రెస్‌కు ఓటు బ్యాంకుగా మారారని, విజయం హస్తానిదేనని జైపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంను ఇచ్చిన సోనియాగాంధీ, యువనేత రాజీవ్‌గాంధీ, ప్రియాంక గాంధీల ప్రచారానికి కర్నాటకలో ప్రజల నుంచి వచ్చిన స్పందన మళ్లీ కాంగ్రెస్ పూర్వ వైభవానికి చేరుతుందనే సంకేతాలు ఇచ్చిందన్నారు.

అంబర్‌పేటలో వేగంగా రోడ్ల అభివృద్ధి పనులు: ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

శాంతినగర్‌లో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, మే 8 ప్రభాతవార్త : అంబర్‌పేట నియోజకవర్గంలోని ప్రతి కాలనీ, బస్తీల్లోని రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. సోమవారం బాగ్‌అం బర్‌పేట డివిజన్, శాంతినగర్‌లో 15 లక్షల వ్యయంతో నూతనంగా వేయనున్న సిసి రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీ లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ అంబర్‌పేట నియోజకవర్గంలోని ఐదు డివిజన్లలో దశలవారీగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అన్ని ప్రాంతాల్లో సిసి రోడ్లు, మంచి నీటి పైప్‌లైన్లు, డ్రైనేజీ పనులు, వర్షపు నీటి పైప్‌లైన్లు, నాలాల అభివృద్ధి, విద్యుత్ లైన్లు, పార్కుల అభివృద్ధి, సుందరీకరణ వంటి పనులను పెద్దఎత్తున చేస్తున్నామని తెలిపారు. అలాగే పాదయాత్రలు నిర్వహించి ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. స్థానికంగా ఎక్కడ సమస్యలు నెలకొన్న తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బి.పద్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రియాంక గాంధీ సభకు తరలివెళ్లిన నాయకులు

ఖైరతాబాద్, మే 8 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి ప్రియాంక గంధీ సభకు కార్పొరేటర్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.విజయారెడ్డి నేతృత్వంలో భారీ సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, నిరుద్యోగులు ప్రభృతులు తరలివెళ్లారు. జై..ప్రియాంక గాంధీ.. జై కాంగ్రెస్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు మారుమోగాయి. రాజధాని నగరంలో జరుగుతున్న సభ విజయవంతం అవుతుందని నిరుద్యోగులు, అభిమాన కార్యకర్తలు కొందరు చెబుతున్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రె స్ అండగా ఉంటుందని వారు ఆశాభావం వ్యక్తంచేశారు. డివిజన్‌లో నియోజక వర్గంగా అభిమానులు కాంగ్రెస్ జెండాలు చేతబూని విజయారెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి. రాష్ట్ర టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, దేశ నేత ప్రియాంక గాంధీ జిందాబాద్ అంటూ రామదండులా కదిలారు. సుస్థిర పాలన అందించేది, పేదల బతుకులకు అండగా ఉండేది ఒక్క కాంగ్రెస్‌యేనని వారంటున్నారు.

గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షులుగా పి.శంకర్

పి.శంకర్ నియమాక పత్రం అందచేస్తున్న గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్(బిలాల్)

గోషామహల్,మే 8 ప్రభాతవార్త: గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ బిసిసెల్ అధ్యక్షులుగా పి.శంకర్ నియమితులయ్యారు. గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్యాలయంలో ఆయనకు నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్(బిలాల్)చేతుల మీదుగా నియమాక పత్రం అందచేశారు.తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన నియోజకవర్గం ఇన్‌చార్జ్ నంద కిషోర్‌వ్యాస్‌కు, మంత్రులు కెటిఆర్,శ్రీనివాస్‌యాదవ్, మహమ్మద్‌అలీ,గ్రేటర్ అధ్యక్షులు మాగంటి గోపినాథ్ శ్రీనివాస్‌యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో బేగంబజార్ డివిజన్ బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ పూజవ్యాస్,బిఆర్ఎస్ నాయకులుశైలందర్ కురమ,పప్పు,శంకర్,అనిత తదితరులు పాల్గొన్నారు.

పూర్తి స్థాయి కమిషనర్‌లను నియమించాలి : ఎ.వెంకటేష్‌ముదిరాజ్

అఫ్జల్‌గంజ్, మే 8 ప్రభాతవార్త: సమాచార హక్కు,చట్టం కమీషనర్లు లేక పరిష్కారాలు ఆలస్యమవుతున్నాయని సమాచార హక్కు చట్టం,పరిరక్షణ కమిటి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగెండ్ల వెంకటేష్‌ముదిరాజ్ ఆరోపించారు. సోమవారం ఎంజె మార్కెట్ సమీపంలో ఉన్న సమాచార చట్టం కమీషన్ ఆఫీస్ వద్ద ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చినట్లు వంటి సమాచార హక్కు చట్టం తెలంగాణ రాష్ట్రములో నిర్లక్ష్యానికి గురి అవుతున్నట్లు అన్నారు. దరఖాస్తుదారులు కార్యాలయాల్లో ధరఖాస్తు చేసుకోగా, మొదటి ఆపిల్ కూడా సమాచారం ఇవ్వట్లేదని,అలాగే రెండవ ఆప్పీల్ చేస్తే స్టేట్ కమీషన్ ఆఫీసులో కమిషనర్లు లేక ధరఖాస్తులు పరిష్కారం కావడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే కమీషనర్లను నియమించాలని డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లా కమిటి నాయకులు స్వామి తదితరులు ఉన్నారు.

యోగాతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది

కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, మే 8 ప్రభాతవార్త : మనం ఆరోగ్యంగా ఉండాలంటే తప్పని సరిగా యోగా చేయవలసిన అవసరం ఉందని జిహెచ్‌ఎంసి బిజెపి కౌన్సిల్ విప్,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.పన్నెండు సంవత్సరాలు నుంచి ఉచితంగా యోగా తరగతులు నిర్వహిస్తున్న వివేకానంద యోగా సంస్థ సేవాకు మ్యాట్స్ ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం యోగా చేయటం వల్ల ఎంతో ఆరోగ్యంగా ఉండటంతో పాటు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు.యోగా గురువు భద్రయ్య,రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి తోకల సుధాకర్‌రెడ్డి, శోభా, మంగ, బండారి కృష్ణ,సురేష్,మనోజ్, బలరామ్,మను యాదవ్, బిజెందర్, బబ్లూ, జితేందర్‌లు పాల్గొన్నారు.

చదువుతోనే మనం ఉన్నత స్థానాలకు చేరుకుంటాం

జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మదన్ మోహన్

హైదర్షాకోట్‌లో చదువులో టాపర్లుగా నిలిచిన చిన్నారులకు ప్రతిభా సర్టిఫికెట్లు అందించి అభినందిస్తున్న దృశ్యం

నార్సింగి, మే 8 ప్రభాతవార్త : నేటి సమాజంలో చదవుతోనే మనం ఉన్న స్థానం నుంచి ఉన్నత స్థానాలకు చేరుకుంటామని, చిన్నారులంతా ఇష్టంగా చదువుకొని జీవితంలో వృద్ధిలోకి రావాలని హైదర్షాకోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదన్‌మోహన్ పేర్కొన్నారు. సోమవారం హైదర్షాకోట్‌లోని షాడోస్ కుంగ్ ఫూ కరాటే గ్రాండ్ మాస్టర్ పూసపాటి మురళీకృష్ణం రాజు తన వద్ద కరాటే నేర్చుకుంటున్న విద్యార్థులకు "ప్రతిభా సర్టిఫికెట్ల"ను అందజేశారు. వివిధ పాఠశాలల్లో చదువుకుంటూ 70.నుంచి 100.శాతం మార్కులు సాధించిన వారికి సర్టిఫికెట్లు ఇచ్చి షాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమానికి మదన్‌మోహన్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు చదువు ప్రాధాన్యత, జీవితంలో మన ఎదుగుదలకు ఎలా ఉపయోగపడుతుంది, మన చదువుల కోసం తల్లిదండ్రులు ఎంత కష్టపడుతున్నారు తదితర అంశాలను వివరించారు. ఇష్టంగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, అప్పుడే తల్లిదండ్రులు, చదువులు చెప్పి గురువులు సంతోషిస్తారని తెలిపారు. చదువుపై విద్యార్థులకు ఆసక్తిని పెంచేందుకు మాస్టర్ మురళీ కృష్ణం రాజు పడుతున్న తపన అభినందనీయమైందన్నారు. అనంతరం మాస్టర్ మాట్లాడుతూ నేటి సమాజంలో చదువు మూడో కన్నువంటిందని, చదువలేని వారు కళ్లున్న అంధులతో సమానమని తెలిపారు. ప్రతీ విద్యార్థి 90శాతం మార్కులు తెచ్చుకోవాలన్న పోటీ తత్వాన్ని వారిలో కలిగించేందుకే ప్రతిభా సర్టిఫికెట్లు ఇవ్వడం, సన్మానాలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో షాడోస్ కుంగ్ ఫూ గౌరవ అధ్యక్షులు కిషోర్, సలహాదారులు నర్సిహ్మారెడ్డి, ఉపాధ్యక్షులు నాగరాజు, బ్లాక్‌బెల్టు విద్యార్థులు శ్రీవెన్నెల యాదవ్, శ్రీకృష్ణ యాదవ్, గణేష్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డీసీపీను సత్కరిస్తున్న శ్రీనివాసరెడ్డి తదితరులు

క్రీడలను ప్రోత్సహించటం అభినందనీయం

నాయిని నరసింహారెడ్డి క్రికెట్ లీగ్-2ను వీక్షించిన డీసీపీ జోయెల్ డేవిస్

ధర్నాచౌక్, మే 8, ప్రభాతవార్త: క్రీడలను ప్రోత్సహిస్తూ క్రికెట్ పోటీలను నిర్వహించటం అభినందనీయమని వెస్టిజోన్ డీసీపీ జోయెల్ డేవిస్ అన్నారు. సోమవారం ఉదయం ఎన్టీఆర్ స్టేడియంలో కొనసాగుతున్న క్రికెట్ పోటీలను ఆయన కార్మిక శాఖ అడిషనల్ కమీషనర్ గంగాధర్ తో కలసి టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్రికెట్ పోటీలలో పాల్గొన్న యువతను ప్రోత్సహిస్తూ పలు సూచనలు చేశారు. అదేవిధంగా జర్మనికి చెందిన పాట్రిక్, అమీ క్రికెట్ పోటీని చూసి ఆనందంతో నాటు, నాటు పాటకు డాన్స్ చేసి సందడి చేశారు. సోమవారం క్రికెట్ పోటీలు అబ్బాస్ సీసీ వర్సెస్ రెడ్‌హిల్స్ లెవెన్‌కు, పుష్ప జూనియర్స్ వర్సస్ స్కై లెవెన్ లకు సోమవారం పోటీలు జరిగినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం ముఖ్య అతిధులను నాయిని నరసింహారెడ్డి ఫౌండేషన్ తరఫున ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసరెడ్డి ఘనంగా సత్కరించారు.

బిజెపి హయాంలోనే దేశం అభివృద్ధి

చార్మినార్, మే 8 ప్రభాతవార్త : కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌ను చార్మినార్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ బిజెపి నాయకులు,మాజీ బిజెపి మైనార్టీ మోర్చ అధికారి ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీతో పాటు పలువురు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మీర్ బాసిత్ అలీ బాక్రీ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం హయాంలోనే దేశం అన్ని రంగాలలోను అభివృద్ధి చెందిందని తెలిపారు.

గురుకుల టీచర్స్ ఎగ్జామ్స్‌కు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ విద్యార్థులకు అవకాశం ఇవ్వాలి

హైదరాబాద్, మే 8,ప్రభాతవార్త: ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ లోయర్ అండ్ హయ్యర్ ఎగ్జామ్ పూరినత చేసుకుని ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ టెక్నికల్ సర్టిఫికేట్ ట్రైనింగ్‌లో ఉన్నటువంటి విద్యార్థులందరికీ గురుకుల టీచర్స్ నోటిఫికేషన్‌కు అప్లై చేసుకునే అర్హత ఇవ్వాలని ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ ప్రెసిడెంట్ గడ్డం రాము డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో పలువురు విద్యార్థులతో కలిసి మాట్లాడారు. ప్రభుత్వం ఇటీవల విడుదల చేస్తున్న గురుకుల టీచర్ల నియామకాల్లో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ విభాగానికి సంబంధించి అప్లై చేసుకునే నాటికి సంబంధిత అర్హత సర్టిఫికేట్ కలిగి ఉండి, కోర్సులు పూర్తి చేయాలనే నిబంధనలు పెట్టారన్నారు. నిజానికి ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ సంబంధించిన అభ్యర్థులందరూ 2019 నుంచి డ్రాయింగ్ లోయర్ అండ్ హయ్యర్, క్రాఫ్ట్ అభ్యర్థులు కూడా విద్యార్హతకు సంబంధించిన అన్ని అర్హత పరీక్షల్లో పాసై ప్రభుత్వం నిర్వహించే ట్రైనింగ్ కోసం ఎదురుచూస్తున్నారన్నారు. అయితే ప్రభుత్వం నిర్వహించాల్సిన ట్రైనింగ్ 2019 నుంచి కరోనా కారణంగా నిర్వహించేలదని ఇటీవల మేనెలలో ట్రైనింగ్ ఇస్తునప్పటికీ పైన చెప్పిన నిబంధన ప్రకారం అర్హత కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. కావున సిఎం కెసిఆర్, మంత్రి సబితాఇంద్రారెడ్డి తదితరులు స్పందించి అభ్యర్థులకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నవీన్, సుప్రజ, భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

గజవాహన సేవలో ఊరేగిన శ్రీనివాసుడు

చిక్కడపల్లి, మే 8 ప్రభాతవార్త: చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి స్వామివారి గజవాహన సేవలో ఊరేగారు. పాంఛరాత్రాగ శాస్త్రోక్తంగా ఉత్సవాలను ఆలయం వ్యవస్థాపక వంశీయులు స్వర్గీయ జి.రాజేంద్రనాథ్‌గౌడ్ కుమారుడు జి.శ్రీనాథ్ గౌడ్‌దంపతులు, ఈవో కె.రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా విష్వక్సేన పూజ, రక్షాబంధనము, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ట, హవనం కార్యక్రమాలు వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. కాగా ఉదయం పఠాధివాసము, హవనము, అనంతరం భేరిపూజ, దేవతాహ్వానము, హవనము, బలిహరణము, శేషవాహనసేవ నిర్వహించారు. కాగా మంగళవారం పల్లకీసేవ, స్వామివారికి ఎదురుకోళ్లు అనంతరం కల్యాణ మహోత్సవం ఉంటుందని ఈవో రామాంజనేయులు వివరించారు.

ఉచిత కాలిగ్రఫీ శిక్షణ తరగతులు

హైదరాబాద్, మే 8 ప్రభాతవార్త: జీవిఆర్ కరాటే అకాడమిలో 15 రోజుల పాటు ఉచిత కాలిగ్రఫీ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని అకాడమి డైరెకర్ డాక్టర్ జిఎస్.గోపాల్‌రెడ్డి వివరించారు. 10 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాల వరకు బాలబాలికలకు ఈ తరగతులను బాల్‌బాడ్మింటన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రిఫరీ బోర్డు డైరెక్టర్ వేమూరి తాండవకృష్ణ ఇస్తారని, ఇతర వివరాలు పొంది పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు.

తెలంగాణ ఈఎస్ఐ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆవిర్భావం

కమిటీనీ ప్రకటిస్తున్న ఈఎస్ఐ ఉద్యోగులు

నాచారం, మే 8 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఈ ఎన్ ఐలో ఉన్న ఉద్యోగ సంఘాలైన టీ జీ జీ ఓ ఏ, టీ ఎన్ జీ వో, టీ జీ ఎం ఈ వి, బీఆర్ఎస్‌కెవి తదితర ఉద్యోగ సంఘాలు కలిసి తెలంగాణ ఈఎస్ఐ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీని సోమవారం ఈఎస్ఐ ఆసుపత్రి కాన్ఫరెన్స్ హాల్లో సమావేశమై నూతన నియమించుకున్నారు. అడ్వయిజర్లుగా డా. వెంకటేష్ బాబు, డా.నాగేందర్, చైర్మన్‌గా డా. చీమ శ్రీనివాస్, కన్వీనర్లుగా వి.వేణుకుమార్, పి.రాజ్‌కుమార్, కోషాదికారిగా ఎ.వెంకర్ రెడ్డి, వైస్ చైర్మన్లుగా డా. ఎన్. సతీష్ కుమార్, ఓంప్రభు, బి.శీనయ్య, బి.శీనయ్య, ధన్‌రామ్, జె.శ్రీనివాస్, కో కన్వీనర్‌గా డా. రవి, గంగాశంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు పలు తీర్మాణాలు చేశారు. నూతన కమిటీ ప్రతినిధులు కేంద్రప్రభుత్వ ఆధీనంలోని ఈఎస్ఐసి రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న తెలంగాణ రాష్ట్ర ఇఎస్ఐని నిర్వీర్యంచేసేందుకు కృట్రలు చేస్తుందని దానిని తీవ్రంగా ఖండించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈఎస్ఐనీ తీసుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలన్నారు. ఈఎస్ఐ డైరెక్టర్‌ను, డాక్టర్‌ను వెంటనే నియమించాలన్నారు. ఈఎస్ఐలో ఖాలీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఈఎస్ఐ హాస్పిటల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సౌకార్యలు, పరికరాలను అందించేందుక కృషి చేయలన్నారు.

జూన్ 8న నగరంలో లింగాయత్ మహార్యాలీ

తెలంగాణ రాష్ట్ర లింగాయత్ సమన్వయ సమితి

పోస్టర్ ఆవిష్కరిస్తున్న మల్లికార్జున్, సంగమేశ్వర్, ఈశ్వరప్ప

హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త: జూన్ 8న తెలంగాణ రాష్ట్ర లింగాయత్ సమన్వయ సమితి ఆధ్వర్యంలో" లింగాయత్ మహార్యాలీ" నిర్వహించనున్న ట్లు నిర్వాహకులు తెలిపారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో సమితి సభ్యులు కల్వ మల్లికార్జున్ అప్ప, పటోళ్ల సంగమేశ్వర్, వెన్న ఈశ్వరప్ప,అవినాష్‌బోషికర్ తదితరులు హాజరై కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 8న ఉదయం నాంపల్లి ఎగ్జిబిషన్‌గ్రౌండ్‌లో ఈర్యాలీ మొదలై ట్యాంక్‌బండ్‌పై గల బసవేశ్వర విగ్రహం వరకు కొనసాగుతుందన్నారు. అలాగే ఎగ్జిబిషన్‌గ్రౌండ్‌లో సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈర్యాలీలో పాల్గొనడానికి యావత్ తెలంగాణ నలుమూల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాలైన కర్నాటక, మహారాష్ట్ర నుంచి లింగాయత్‌లు పెద్దసంఖ్యలో హాజరవుతారన్నారు. ఈసమావేశంలో నాయకులు శివకుమార్, శంకర్ పటేల్, బెడికానే హన్మంతు, విజయ్‌కుమార్ పట్నే, సతీష్, పల్లె వీరమణి, సుభాష్, మధు, దినేష్ పాటిల్, శివకుమార్, రాచప్ప రాజేశ్వరి,రేణుక తదితరులు పాల్గొన్నారు.

చట్టాల పట్ల బాలికలకు అవగాహన కలిగి ఉండాలి

సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్

కార్యక్రమంలో పాల్గొన్న మెట్రో పాలిటన్ క్రిమినల్ కోర్టు నాంపల్లి సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్

చార్మినార్, మే 8 ప్రభాతవార్త : చట్టాలు పట్ల బాలికలకు అవగాహన కలిగి ఉండాలని మెట్రో పాలిటన్ క్రిమినల్ కోర్టు నాంపల్లి సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ అన్నారు. పాతబస్తీ దూద్ బౌలిలోని అశ్రిత హోంలో సోమవారం కేరింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన లీగల్ అవేర్‌నెస్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆమె అశ్రిత్ హోంకు చెందిన బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ బాలికలు బాల్యం నుంచి మంచి క్రమ శిక్షణతో చదవుకోవాలని తెలిపారు.బాలికలకు తప్పని సరిగా చట్టాలు గురించి తెలిసి ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని,బాలికలు బయటకు వెళ్లె సమయంలో అధైర్య పడకుండ మనోనిబ్బరం కలిగి ధైర్యంగా ఉండాలని ఆమె కోరారు. అశ్రిత హోంకు చెందిన బాలికలకు చట్టాలపై అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో కేరింగ్ అండ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ అబ్దుల్ వాసిక్,అశ్రిత్ కమ్యూనిటీ కేర్‌కో ఆర్డినేటర్ వి.పర్వతాలు,లీగల్ వాలంటీర్లు ముజీబుద్దీన్,షహీద్ అలీ,మహ్మద్ వాజిద్,అశ్రిత హోం సిబ్బంది రామస్వామి,నాగమణితో పాటు పలువురు పాల్గొన్నారు.

ఆత్మహత్యకు పాల్పడుతున్న వ్యక్తిని కాపాడిన పోలీసులు

నాచారం, మే 8 ప్రభాతవార్త: ఉప్పల్ పోలీసులు సకాలంలో స్పందించి ఆత్మహత్యకు పాల్పడుతున్న ఓ వ్యక్తిని కాపాడిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం. ఉప్పల్ కురుమనగ

అధికారులు, ప్రజాప్రతినిధులు...ప్రగతి రథ చక్రాలు

-మండల సర్వసభ్య సమావేశంలో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్

మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్

నందిగామ మే8,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలందరికి చేర్చడంలో అధికారుల ప్రజాప్రతినిధుల సేవలు అమోఘమని జడ్పివైస్ చైరనమన్ ఈట గణేష్ ,ఎంపిపి ఎం.ప్రియాంక శివశంకర్ గౌడులు అన్నారు.సోమవారం నందిగామ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హైస్కూల్ సమావేశ మందిరంలో ఎంపిపి ఎం.ప్రియాంక శివశంకర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు...గ్రామీణ ప్రాంత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడంలో అధికారులు ,ప్రజాప్రతినిధులు ప్రగతి రథచక్రాలని వారు అభివర్ణించారు.ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రధాన భూమిక పోషించే మండల సర్వసభ్య సమావేశాలకు ఎంపిటిసిలు,సర్పంచ్‌లు,అధికారులు రాకపోవడం తగదని అన్నారు.ఈలాంటివి భవిష్యత్‌లో పునరావృత్తం కావొద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎం.మంజుల,ఎంపిడివో బాల్ రెడ్డి,ఎంపివో గిరిధర్,డిప్యూటీ తహసీల్దారు విజయ్ కుమార్,ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ,దేపల్లే కుమార్ గౌడ్,కాట్న మాధవి,రమావత్ రాజు నాయక్,సర్పంచ్‌లు జె.కె నర్సింలు,వానరాసి ఎల్లమ్మ,ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌పై అవగాహన కలిగి ఉండాలి

-ధారుర్ ఎస్ఐ సంతోష్ కుమార్

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సంతోష్ కుమార్

ధారుర్ మే8,ప్రభాతవార్త : ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై సంతోష్ కుమార్ ,అన్నారు.ధారుర్ పోలీస్ స్టేషన్ వద్ద ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బైక్‌పై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలని,కారులో ప్రయాణించినప్పుడు సీటు బెల్ట్ పెట్టుకోవాలన్నారు.ముఖ్యంగా రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం 20 నుండి 30 సంవత్సరాలలోపు వారే అధిక శాతం మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నడిపితే చట్టరిత్యా శిక్షలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ మురళీ,ప్రజలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించండి ..ప్రాణాలు కాపాడుకొండి : సిఐ అప్పయ్య

హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని ధారుర్ సిఐ అప్పయ్య అన్నారు. మండలంలోని హెల్మెట్ వాడకంపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని సూచించారు.ఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడు తమ కుటుంబ సభ్యులను గుర్తి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సంతోష్ కుమార్ వాహనదారులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వడ్డెర కులస్తుల సమస్యలు పరిష్కరించండి

- టిఎస్ఎండిసి కార్పొరేషన్ జనరల్ మేనేజర్‌ను కలిసిన నేతలు

టిఎస్ఎండిసి కార్పోరేషన్ జనరల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నేతలు

తాండూరు, మే 8, ప్రభాతవార్త :

వడ్డెర కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే సరిస్కరించేలా చర్యలు తీసుకోవాలని వడ్డెర పోరాట సమితి అధ్యక్షులు గంజి సంతోష్‌కుమార్, తాండూరు ఇంచార్జ్ శాండ్‌కుమార్‌లు టిఎస్ఎండి కార్పోరేషన్ జనరల్ మేనేజర్ పండు రంగరావును కలిసి వినతిపత్రం అందజేశారు. వడ్డెర వృత్తి అయినటువంటి క్వారీలలో వడ్డెర హక్కులు, క్వారీలలో జరుగుతున్న ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. గతంలో రాక్ సాండ్ క్వారీలను వడ్డెర కులానికి కేటాయిస్తామని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కేటీఆర్ హామి ఇచ్చారని గుర్తు చేశారు. కాని ప్రభుత్వం ఇంత వరకు అటువైపు అగులు వేయలేదని అన్నారు. అయితే, అవిషయంపై టిఎస్ఎండి కార్పోరేషన్ జనరల్ మేనేజర్ పండు రంగరావు సానుకూలంగా స్పందించారని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించేలా కృషి చేస్తానని హామి ఇవ్వడం జరిగిందని వడ్డెర పోరాట సమితి అధ్యక్షులు గంజి సంతోష్‌కుమార్, తాండూరు ఇంచార్జ్ శాండ్‌కుమార్ మీడియాకు తెలిపారు.

సిఎం సహాయనిధి పేదలకు వరం

షాబాద్, మే 8, ప్రభాతవార్త :

సీఎం సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిదని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. సోమవారం చేవెళ్ల క్యాంపు కార్యాలయంలో షాబాద్ మండలం తిమ్మారెడ్డిగూడ గ్రామానికి చెందిన గుత్తి అనితకు లక్ష రూపాయల ఎల్‌ఓసిని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీఎం సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిదన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మద్దూర్ పాండు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.



సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

తట్టెపల్లిలో ఉద్రిక్తత....మండల సాధన దీక్ష భగ్నం

-25 మంది మండల సాధన సమితి సభ్యులు అరెస్టు, విడుదల
-అనుమతి లేకుండా దీక్షలు చేపడితే చర్యలు
-తాండూరు రూరల్ సిఐ రాంబాబు

పోలీస్‌స్టేషన్‌లో నినాదాలు చేస్తున్న మండల సాధన సమితి సభ్యులు

పెద్దేముల్, మే 8, ప్రభాతవార్త:

పెద్దేముల్ మండలం తట్టెపల్లి చౌరాస్తాలో గత 32 రోజులుగా మండల సాధన కోసం సమితి సభ్యులు చేపడుతున్న దీక్షను సోమవారం పోలీసులు భగ్నం చేయడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సోమవారం ఉదయం రిలే నిరహార దీక్ష వద్దకు ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు రాగానే తాండూరు రూరల్ సిఐ రాంబాబు నేతృత్వంలో ఎస్ఐలు అన్వేస్‌రెడ్డి, అబ్దుల్ రవూఫ్, విద్యాచరణ్‌రెడ్డి పోలీసులతో వచ్చి దీక్షకు అనుమతులు చూపాలని సాధన సమితి సభ్యులు యంపిటిసి శంకర్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గోపాల్, పీఏసిఎస్ మాజీ డైరెక్టర్ ప్రభుకుమార్, బిఆర్ఎస్‌పార్టీ నాయకులు ఏసప్ప తదితరులు అడుగగా అనుమతిలేదని చెప్పడంతో పోలీసులు దీక్షను భగ్నం చేసి వాహనాలలో పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మండల సాధన సమితి సభ్యులను పోలీసులు అరెస్టు చేయడంతో అక్కడ పరిస్థితులు ఉద్రికంగా మారి పోలీసు జులుం నశించాలని అంటు నినాదాలు చేస్తు, గ్రామ ప్రజలు పెద్దఎత్తున పోలీస్‌స్టేషన్‌కు తరలివచ్చారు. ఈ సందర్భంగా సిఐ రాంబాబు మాట్లాడుతూ... అనుమతులు లేకుండా దీక్షలు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. నెల రోజుల పాటు దీక్షను కొనసాగించిన తాము ఏమి అడ్డుకోలేదని, ఎక్కువ రోజులు దీక్ష చేపట్టాలంటే అనుమతులు తప్పనిసరి తీసుకోవాలని సూచించారు. అరెస్టు చేసిన మండల సాధన సమితి సభ్యులను కొంత సమయం తరువాత వదిలిపెట్టారు. తట్టెపల్లి మండల సాధన సమితి దీక్ష స్థలం వద్ద పోలీసులను ఏర్పాటు చేశారు.

25 మంది మండల సాధన సమితి సభ్యులు అరెస్టు, విడుదల

గత 32 రోజులుగా మండల సాధన కోసం దీక్ష చేపడుతున్న యంపిటిసి శంకర్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గోపాల్, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ ప్రభుకుమార్, ఏసప్ప, రాజు, పండరి, ముబారక్, సోఫి పటేల్, గఫార్‌తో పాటు 25 మందిని పోలీసులు అరెస్టు చేసి అనంతరం విడుదల చేశారు.

పోలీసులు అరెస్టు చేసిన మండల ఏర్పాటు కోసం పోరాటం ఆగదు : మండల సాధన సమితి సభ్యులు

పోలీసులు అరెస్టు చేసిన తట్టెపల్లి మండల ఏర్పాటు కోసం పోరాటం ఆగదని మండల సాధన సమితి సభ్యులు తేల్చిచెప్పారు. తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రభుత్వం ప్రకటించేవరకు పోరు సాగిస్తామని అన్నారు. ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకొని దీక్షను మళ్ళి ప్రారంభిస్తామని అన్నారు. కొంత మంది చిల్లర నాయకుల వల్ల మండల ఏర్పాటు ఆగిపోదని ఆగ్రహం వ్యక్తంచేశారు.తట్టెపల్లి మండల ఏర్పాటు కోసం ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి చేస్తున్న సహకారం మరువలేనిదని కొందరు నాయకులు తమ అభిప్రాయం వ్యక్తంచేశారు.తట్టెపల్లి చాల వెనుకబడిన ప్రాంతమని, మౌళిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. తట్టెపల్లిని నూతన మండల కేంద్రంగా చేయవలసిన అవసరం ఎంతైన ఉందని మండల సాధన సమితి సభ్యులు యంపిటిసి శంకర్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గోపాల్, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ ప్రభుకుమార్, ఏసప్ప తదితరులు డిమాండ్ చేశారు.

హెల్మెట్ ధరించండి..విలువైన ప్రాణాలను కాపాడుకోండి

-హెల్మెట్‌పై వాహనదారులకు ఎస్సై రవిగౌడ్ అవగాహన

హెల్మెట్‌పై వాహనాదరులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై రవిగౌడ్

కొడంగల్,మే 8ప్రభాతవార్త

ప్రతి ద్విచక్ర వాహనదారుడు విధిగా హెల్మెట్‌ను ధరించి తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని ఎస్సై రవిగౌడ్ అన్నారు.సోమవారం కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా,బస్టాండ్ ప్రాంతాల్లో ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టి హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలను నడుతుపున్న వారికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు.ట్రిపుల్ రైడింగ్ మద్యం సేవించి వాహనాలు నడుపడం,మైనర్‌లు వాహనాలు నడుపడం చట్టరీత్యా నేరమన్నారు.వాహనాలు నడిపే సమయంలో రోడ్డు ప్రయాణిస్తున్న సమయంలో వాహనానికి సంభందించిన ఆర్సీ,డ్రైవింగ్ లైసన్స్,ఇన్సూరెన్ పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.హెల్మెట్‌లు ఉన్నా వాటిని ధరించకుండా నిర్లక్ష్యంగా వాహనాలు నడుపడం సరికాదన్నారు.ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తే జరిమానాలతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.ప్రధానంగా ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్ ధరించడం బాధ్యతగా గుర్తించాలన్నారు.రోడ్డు ప్రయాణిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ఏదైనా ప్రమాదం సంభంవించినా హెల్మెట్ ధరించడంతో ప్రాణాపాయస్థితి నుంచి బయటపడే అవకాశం ఉంటుందన్నారు.హెల్మెట్ ధరించక పోవడంతో రోడ్డు ప్రమాదాల్లో ఎంతో మంది మత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం తమ కుటుంబ సభ్యులు,భార్య పిల్లలను దృష్టిలో ఉంచుకొని రోడ్డుపై ప్రయాణించే సమయంలో హెల్మెట్ ధరించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే కార్లు,జీపులు వాహనాలు నడిపే వారు విధిగా సీటుబెల్టు ధరించాలని సూచించారు.అలాగే పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే జరిమానాలు తప్పవన్నారు.కాగా పోలీసులకు పట్టుబడిన 43 వాహనాల్లో కేవలం 6గురు మాత్రమే హెల్మెట్ ధరించడం పట్ల ఎస్సై అసహనం వ్యక్తం చేశారు.ఇకపై ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టునున్నట్లు ఎస్సై తెలిపారు.కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలి

మేడ్చల్ మే8,ప్రభాతవార్త :

మేడ్చల్ మండల పరిధిలోని గుండ్ల పోచంపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ బేరీ ఈశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాల ప్రతిష్టాపనలో పలువురు రాజకీయన ప్రముఖులు ముఖ్యఅతిథులుగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి సుశీల్ కుమార్ మాట్లాడుతూ...అంబేద్కర్ ఆశయాల అనుగుణంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేసేనత సరిపోదని ఆయన వెనుక పాటు తనాన్ని అరికట్టేందుకుగాను చేసిన కృషిని గుర్తుంచుకొని ప్రతి ఒక్కరూ పాటించినప్పుడే ఆయన బడుగు బలహీన వర్గాల కోసం చేసిన కృషితో పాటు రాజ్యాంగాన్ని అందించిన ఘనతకు సాకారం అవుతుందని అన్నారు. మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ....రాష్ట్రంలో మేడ్చల్ ఒక చరిత్రని అదేవిధంగా తాను ఉన్న గుండ్లపోచంపల్లి కూడా ఒక చరిత్రగా మారిందన్నారు.తనకు భగవంతుడు అన్ని కల్పించాలని భవిష్యత్తులో మహానీయుల అడుగుజాడల్లో నడిచేందుకు ప్రజాసేవకే అంకితం అవుతానని జీవితంలో తాను అన్ని పదవులను అనుభవించానని అన్నారు.సీని నటుడు మాజీ రాజ్యసభ సభ్యుడు మోహన్ బాబు మాట్లాడుతూ...ఈశ్వర్ విగ్రహాలు ఏర్పాటు చేయడం గొప్ప విషమని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గద్దర్ ,మధుయాష్కీ అద్దంకి దయాకర్,మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి,మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రం రెడ్డి,ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు అశోక్,మేడ్చల్ మండలానికి చెందిన నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

యువ సంఘర్షణ సభకు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



యువ సంఘర్షణ సభలో పాల్గొన్న కొడంగల్ కాంగ్రేస్ నాయకులు

కొడంగల్,మే 8ప్రభాతవార్త

పీసీసీ అధ్వర్యంలో చేపట్టిన యువ సంఘర్షణ సభకు కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి యువజన కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు పెద్ద ఎత్తున తరలివెళ్ళారు.హైద్రాబాద్‌లోని సరూర్‌నగర్‌లో టీపీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి అద్వర్యంలో చేపట్టిన యువ సంఘర్షణ సభకు కాంగ్రేస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి,టీపీసీసీ సభ్యులు ఎండీ.యూసుఫ్,నందారం ప్రశాంత్ అద్వర్యంలో కొడంగల్,బొంరాస్‌పేట్,దౌల్తాబాద్,దుద్యాల మండలాల నుంచి కాంగ్రేస్ నాయకులు వివిధ వాహనాల్లో తరలివెళ్ళారు.ఈ సందర్భంగా వారు స్దానిక అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి హైద్రాబాద్ సభకు తరలివెళ్ళారు.ఈ సందర్భంగా కాంగ్రేస్ నాయకులు కొడంగల్ నయ్యూం,దాము, రాము,తార్యానాయక్, అసీఫ్ ఖాన్,అశ్వాక్,హమీద్,జావిద్,పర్సాపూర్ నర్సింహ తదితరులు ఉన్నారు.

విద్యతో పాటు కంప్యూటర్ ఎంతో అవసరం

శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్‌లను అందిస్తున్న దృశ్యం

కొడంగల్,మే 8ప్రభాతవార్త : నేటి సాంకేతిక యుగంలో విద్యార్థులకు విద్యతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అసవరమని వివేకానంద సేవా సమితి నిర్వహకులు కృష్ణ స్వామి,యువజన కాంగ్రేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు,టిజెఎసి నాయకులు అంగడిరైచూర్ కిష్టప్ప,విబిఆర్ కంపూ ్యటర్ ఇనిస్ట్యూట్ నిర్వహకులు భీమ్‌రాజ్‌లు అన్నారు.కొడంగల్ పట్టణంలోని విబిఆర్ కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సోమవారం సర్టిఫికెట్‌లను అందజేశారు.అలాగే నూతన విద్యార్థులకు స్వాగత కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నేటి కాలంలో కంప్యూటర్ అవశ్యకతను,కంప్యూటర్ అవసరాలను విద్యార్థులకు వివరించారు.ప్రతి విద్యా ర్థికి కంప్యూటర్ అవసరమని,చదువుతో పాటు కంప్యూటర్ విక్షణ పొందితే ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు.బిసి విద్యార్థి సంఘం నాయకులు శివకుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

పోచారం మున్సిపల్‌లో త్వరలో రెండు బస్తీ దవాఖానాలు ప్రారంభిస్తాం : చైర్మన్

పోచారంలో ప్రారంభోత్సవానికి ముస్తాబైన బస్తీ దవాఖానను పరిశీలించిన చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు

ఘట్‌కేసర్ రూరల్, మే 8, ప్రభాతవార్త:

పోచారం మున్సిపల్‌లో ప్రారంభోత్సవానికి ముస్తాబైన బస్తీ దవాఖానాలను సోమవారం చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి కమిషనర్‌తో కలిసి ఆయా వార్డుల్లో పర్యటించి పరిశీలించారు. మున్సిపల్ పరిధిలోని పోచారం, యంనం పేట్‌లోని గ్రామాల్లో పేద ప్రజలకు సత్వరమే వైద్యసేవలు అందించండానికి బస్తీ దవాఖానలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 11 వ తేదిన మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు చైర్మన్ పేర్కొన్నారు. పోచారంలో నిర్మించిన బస్తీ దవాఖానాకు 15 వ ఆర్థిక సంఘం నిధుల నుండి 13 లక్షలు, యంనంపేట్‌లో నిర్మించిన బస్తీ దవాఖానకు ఏడు లక్షల నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఆయా వార్డుల్లో నిర్మించిన బస్తీ దవాఖానాలు నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభోత్సవానికి తుది మెరుగులు దిద్దుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొండల్ రెడ్డితో పాటు కమిషనర్ ఎ. సురేశ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, ఏఈ. నరేశ్, ప్రైమరి హెల్త్ సెంటర్ డాక్టర్ శోభాన, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ఎం. సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంటు బాలేశ్, నాయకులు నర్రి కాశయ్య, బి. జగన్‌మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

-ఎంఐఎం తాలూకా అధ్యక్షులు గుల్షన్

కొడంగల్,మే 8ప్రభాతవార్త

కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండలం హకీంపేట్ గ్రామంలో దళితులపై దాడులకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎంఐఎం తాలూకా అధ్యక్షులు ఎస్సీ.గుల్షన్ డిమాండ్ చేశారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతు హకీంపేట్ గ్రామంలో ఆదివారం జరిగిన బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో బీసీ వర్గానికి చెందిన పలువురు అదే గ్రామానికి చెందిన దళితులపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించి వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని లేని పక్షంలో ఎంఐఎం పార్టీ అధ్వర్యంలో దళితులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు.

శ్రీ యోగానంద లక్ష్మీ నర్సింహ స్వామి ఆలయంలో ఘనంగా చక్రతీర్థం

శ్రీ యోగానంద లక్ష్మీ నర్సింహ్మ స్వామి వారి సన్నిధిలో ఆలయ కమిటీ చైర్మన్ జాజుల నర్సింహ్మ,మాజీ సర్పంచ్ పెంటయ్యలను సన్మానిస్తున్న భక్తులు,తదితరులు

పూడూరు, మే 8, ప్రభాతవార్త :

పూడూరు మండలం పరిధిలోని రాకంచెర్ల గ్రామంలో వెలసిన శ్రీ తిరుమలనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరిరోజు సోమవారం శ్రీ యోగానంద లక్ష్మీ నర్సింహ్మ స్వామి వారికి ఛక్రతీర్థం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ జాజుల నర్సింహ్మ,మాజీ సర్పంచ్ పెంటయ్య,కమిటీ సభ్యులతో పాటు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.పలు గ్రామాలకు చెందిన భజన మండలీలు పాల్గొని శ్రీ రాకంచెర్ల వెంకట దాసులవారి సంకర్తనలను ఆలాపించారు.ఈ సందర్భంగా ఆలయం ఆవరణతో పాటు గ్రామం అంతా శ్రీ లక్ష్మీనర్సింహ్మ స్వామియే నమ: నామ స్మరణతో మార్మోగింది.చివరి రోజు సందర్భంగా రాకంచెర్ల తిరుమల నాథస్వామి వారి భక్తుల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్ జాజుల నర్సింహ్మ,మాజీ సర్పంచ్ పెంటయ్యలతో పాటు ఆలయ కమిటీ సభ్యులు,పూజారులను శాలవా,పూలమాలలో ఘనంగా సన్మానించారు.

కంటి వెలుగు ప్రారంభించిన సర్పంచ్ పాండురంగారెడ్డి

మోత్కుపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ పాండురంగారెడ్డి

కోట్‌పల్లి, మే 8 ప్రభాతవార్త :

కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో సోమవారం నాడు కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. కంటి వెలుగు పథకం దేశంలో ఎక్కడా లేదన్నారు. బిజెపి పరిపాలించే రాష్ట్రాలలో ఎక్కడ లేని పథకాలు మన తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయన్నారు. కంటి చూపు సమస్యను నిర్లక్ష్యం చేయొద్దన్నారు. కంటి పరీక్ష కేంద్రాలకు పోయికంటి పరీక్షలు చెయించుకోవాలన్నారు. కంటి చూపు తక్కువ ఉన్నవారికి పరీక్షలు నిర్వహించి కళ్ళజోడును అందించడమే కాకుండా అవసరమయ్యే వారికి శాస్త్ర చికిత్సలు కోరకు సంబంధిత ఆసుపత్రులకు పంపస్తారన్నారు. ఈ సువర్ణ అవకాశాన్ని గ్రామ ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు సురేష్, డాక్టర్లు పూజ, రవిందర్‌రెడ్డి, ఏఎన్‌యం నర్సమ్మ, సిబ్బంది రహిమాన్, భరత్, ఆశావర్కర్లు రత్నమ్మ, వినోధ, డిలర్ రాములు, అంగాన్‌వాడీ కార్యకర్త సుశీల, తదితరులు పాల్గొన్నారు,

సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యం

-యువ సంఘర్షణ సభకు బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు
-జడ్పిటిసి ధారాసింగ్

యువ సంఘర్షణ సభకు బయలు దేరుతున్న కాంగ్రెస్ నాయకులు

పెద్దేముల్, మే 8, ప్రభాతవార్త:

సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జడ్‌పిటిసి ధారాసింగ్ అన్నారు. సోమవారం నిర్వహించిన చలో హైదరాబాద్ యువ సంఘర్షణ సభకు మండలంలోని మంబాపూర్ గ్రామంలో జెండా ఊపి కాంగ్రెస్ శ్రేణులు బయలుదేరారు. ఈ సందర్భంగా ధారాసింగ్ మాట్లాడుతూ ఎన్నికలలో సిఎం కేసిఆర్ ఇచ్చిన హమీలను విస్మరించారని ఆరోపించారు. రుణమాఫీ, నిరుద్యోగ భృతి, ఇంటికో ఉద్యోగం, డబుల్‌బెడ్ రూంఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి తదితర వాటిలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ హయంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని అన్నారు. రానున్న ఎన్నికలలో సిఎం కేసిఆర్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని ఆరోపించారు. నిరుద్యోగ నిరసన ర్యాలీకి బయలుదేరిన వారిలో టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ యండి.రియాజ్,మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గోపాల్, సీనియర్ నాయకులు పి.జనార్ధన్‌రెడ్డి, గోనూర్ నర్సి రెడ్డి, హన్మాపూర్ మాజీ సర్పంచ్ లొంక నర్సిములు, మంబాపూర్ మైపూస్, మౌలానా, కిరన్,డిపై నర్సిములు తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనేది ఎన్నడు?

-రోడ్డుపైనే ధాన్యం నిల్వలు

- రోజులు గడుస్తున్న ఏర్పాటు కానీ కొనుగోలు కేంద్రాలు

బషీరాబాద్,మే 08,ప్రభాతవార్త:

రైతుల పక్షాన నిలబడుతానన్న కెసిఆర్ సారు.రైతులను రోడ్డుమీద నిలబెడుతున్నాడని రైతన్నలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వరి ధాన్యం కోసి రోజులు గడుస్తున్న దాన్యం కొనే నాథుడే లేదన్నారు.బషీరాబాద్ మండల పరిధిలోని మైల్వార్ గ్రామానికి చెందిన రైతులు ఆదివారం నాడు రోడ్డు ఎక్కారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మైల్వార్ గ్రామంలో అధికంగా వరి సాగు చేస్తుంటామన్నారు.మండల పరిధిలోని 36 గ్రామపంచాయతీల్లో కెల్లా అతిపెద్ద వ్యవసాయ గ్రామం అన్నారు.ఇక్కడ రైతులు ఏడాదిలో ఖరీఫ్,యాసంగి వరి పంటలను తీ